బీఆర్ఎస్ నాయకుడి మృతి

- బాధిత కుటుంబానికి చిట్టెం పరామర్శ

ఓబయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, ఆగస్టు 13 : మండలంలోని అవులోనిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఓబయ్య (65) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని భౌతికకాయానికి నివాళుర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, శివరాములు, తిమ్మయ్య ఉన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

జడ్చర్ల, ఆగస్టు 13 : కోల్‌కతా ఆర్‌జీ కార్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అత్యాచారం, దారుణంగా హత్యకు గురైన లేడి డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలంటూ జడ్చర్ల ఐఎంఏ, జడ్చర్ల డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ నుంచి పట్టణంలోని నేతాజీచౌక్ వరకు డాక్టర్లు కొవ్వొత్తులను చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

నారాయణపేట టౌన్, ఆగస్టు 13 : మండలంలోని పేరపల్లకు చెందిన అనంతయ్య అనారోగ్యానికి గురయ్యాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆర్థికసాయం ఇప్పించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కోరారు. ప్రభుత్వం తరపున రూ.2 లక్షల 50వేలు మంజూరు చేయించి మంగళవారం ఆమె సీవీఆర్ బంగ్లాలో ఎల్‌వోసీ పత్రాన్ని బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ శంకర్, ఉన్నారు.

అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 13 : మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన రాములుకు మంగళవారం సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. రాములు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సీఎం సహాయనిధికి రెఫర్ చేశారు. అతనికి రూ.60వేలు మంజూరు కాగా చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో విజయ్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

చిన్నారులకు చేయూత

మూసాపేట, ఆగస్టు 13 : మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాలకు హెచ్‌బీఎల్(పవర్ సిస్టం లిమిటెడ్) కంపెనీ వారు చిన్నారులకు పౌష్టికాహారం అందజేశారు. మంగళవారం సీడీపీవో అరుణ మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు పల్లిచిక్కీలు, దుస్తులను, నిత్యం పాలు పంపిణీ చేస్తూ, అంగన్‌వాడీ కేంద్రాల గదుల పునర్నిర్మాణానికి సహకరించడం చాలా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అనురాధ, మేనేజర్ యాదగిరిరెడ్డి, సూపర్‌వైజర్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత : కేసు నమోదు

నవాబ్‌పేట, ఆగస్టు13 : మండల మహాలక్ష్మీ సూపర్ మార్కెట్‌లో మంగళవారం అక్రమంగా విక్రయిస్తున్న 5 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై కరుణ తెలిపారు. మహాలక్ష్మీ సూపర్ మార్కెట్‌లో గత కొంతకాలం నుంచి నల్లబెల్లం విక్రయిస్తున్నారనే ఫిర్యాదుతో సోదాలు నిర్వహించగా నల్లబెల్లం పట్టుబడ్డట్లు వివరించారు. షాప్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

సమగ్ర విచారణ జరిపించాలి

మహబూబ్‌నగర్ , ఆగస్టు 13 : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పారిశుధ్య, సెక్యూరిటీ పేషెంట్‌కేర్ సూపర్‌వైజర్ కార్మికుల జీతాలు, పీఎఫ్ చెల్లింపుల్లో సాయిసెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ అవినీతికి పాల్పడుతున్నారని వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి సురేశ్ డిమాండ్‌చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన నోటీసులు సూపరింటెండెంట్‌కు అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Dasargoddi Village కి చెందిన Arshad Ali S/o Amjad Ali, aged 23 years, Occ: Business, R/o H.No.3-97, Vanayakunta Majara Dasargoddi Village, Makthal Mandal, Narayanpet Dist. **Applicant / Borrower,** Amjad Ali S/o Mohammed Khasim Ali, aged 67 years, Occ: Business, R/o H.No.3-97, Vanayakunta Majara Dasargoddi Village, Makthal Mandal, Narayanpet Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింద అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of Open plot No.181 total extent 150 Sq. Yards, in Sy.No.80/AA, situated within the limits of Srinivasa nagar-II, Makthal Village & Mandal, Narayanpet Dist. **Bounded by: East:** 30 ft. Road, **West:** Plot No.173, **North:** 16ft. Road, **South:** Plot No.180.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పత్రిక ప్రకటన

ఇందుమూలముగ సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా! శ్రీమతి అజీజ్ జి భర్త అబ్దుల్ గని, వయస్సు 72 సం॥లు, నివాసము ఇంటి నెంబర్ 6-4-92/7/C, హనుమాన్‌పురా, మహబూబ్ నగర్ టౌన్ & జిల్లా గారి పేరిట యున్న ప్లాటు యొక్క లింక్ దస్తావేజు అనగా మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో గల క్రిస్టియన్ పల్లి శివారు / వీధిలో గల భూమి సర్వే నెంబర్ 95లో ప్లాటు నెంబర్ 8 గల ప్లాటు యొక్క లింక్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 2859/1997 గల ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినదని తెలిపినారు. కావున ఇట్టి ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 2859/1997 గల ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్ ఎవరికైన లభించినచో దయచేసి ఈ క్రింద కనబర్చిన చిరునామాకు అందించగలరని కోరిక.

శ్రీమతి అజీజ్ జి.
సెల్ నెం.9966751477

MOHD. YASERULLAH KHAN B.Sc., L.L.B.
Advocate
Mahabubnagar (T.S)
Cell: 9700428538 & 9398469233

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bandameedipally కి చెందిన Mohammed Amer S/o Taher Pasha, aged 30 years, Occ: Mestri R/o H.No.2-76, Near Laxmidevi Temple, Bandameedipally, Mahabubnagar Mandal & Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of Open plot No.37 part total extent 80.55 Sq.yards, in Sy.No.227/7, situated within the limits of Boyapally, Mahabubnagar. **Bounded by: East:** Plot No.37 remaining part, **West:** Plot No.34, **North:** 20ft Road, **South:** Plot No.36.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Hanwada Village కి చెందిన Dasari Laxmaiah S/o Ramulu, aged 42 years, Occ: Agriculture, R/o H.No.2-21, Hanwada Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of Open plot No.10 part total extent 150 Sq.yards, in Sy.No.3, situated within the limits of Hanwada Village & Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 15 Ft. Road, **West:** Plot No.11, **North:** Plot No.12, **South:** Plot No.8.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

న్యాయం కోసం కార్మికుల నిరసన

ఫార్మా కంపెనీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

మహ్మదాబాద్, ఆగస్టు 13: ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఫార్మా కంపెనీ మూసివేసి అందులో పనిచేస్తున్న ఉద్యోగులను వారి కుటుంబాలను రోడ్డున పడేటట్లు చేసిన రోనార్ ఫార్మా కంపెనీ యాజమాన్యం తమకు న్యాయం చేయాలంటూ మంగళవారం కార్మికులు కంపెనీ ఎదుట ఆందోళన నిర్వహించారు. మండలంలోని దేవాయిపల్లి ఎక్స్ రోడ్డులో ఇండస్ట్రీయల్ పార్కులోని రోనార్ ఫార్మా కంపెనీ యాజమాన్యం అందులో పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కంపెనీని మూసి వేస్తున్నట్లు ప్రకటించి తమను కంపెనీకి రావద్దని బెదిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పనిచేస్తున్న వారికి ఎలాంటి డ్యాక్యుమెంట్ ఇవ్వకుండానే ఇతర కంపెనీల్లో పని చేయాలన్నా ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు ఇవ్వకుండానే ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించకుండా తెలివిగా కంపెనీ మూసి వేశారని ఆరోపించారు. కంపెనీ యజమానికి ఎన్నిసార్లు ఫోన్లు చేసినా స్పందించడం లేదని, ఇప్పటికైనా కంపెనీ నుంచి తమకు రావాల్సిన అపాయిట్‌మెంట్ ఆర్డర్, రిలీవింగ్ లెటర్, పేస్లిప్పు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్‌కుమార్, బాలకృష్ణ, రాకేశ్, భార్గవ్, భానుప్రసాద్, రవికిశోర్, రాములు, అకిలేశ్‌యాదవ్, మాన్యనాయక్, గోపి రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు చూడండి

తాసీల్దార్, వసతిగృహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఆగస్టు 13 : మక్తల్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు సరిపడే భవనాలను చూడాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. మంగళవారం శిథిలావస్థకు చేరిన తాసీల్దార్ కార్యాలయం, వసతి గృహాన్ని పరిశీలించి వెంటనే మరమ్మతులు నిర్వహించి ఇతర కార్యాలయాలకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మహిళా శిశు సంక్షేమ కార్యాలయాన్ని పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు సమకూర్చేందుకు పాత భవనాలను పరిశీలించి వాటి మరమ్మతులు చేసి సొంత భవనాల్లో ప్రభుత్వ కార్యాలయల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మక్తల్, ఆగస్టు 13 : మక్తల్ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే పాఠశాల తనిఖీ

మాగనూరు, ఆగస్టు 13 : మండలంలోతని కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పరిసరాలు, తరగతి గదులను పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎం నర్సింహారెడ్డి పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మూత్రశాలలు నిర్మించినా కాంట్రాక్టర్ వాటిని అప్పగించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాగనూర్ నాయకుడు ఆనంద్ గౌడ్, కొత్తపల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

విద్యార్థికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఆగస్టు 13 : కోయిల్‌కొండ మండలం వింజమూరు పంచాయతీ పరిధిలోని పాతర్లగడ్డతండాకు చెందిన బనావత్ శ్రీనివాస్ ఏపీ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలోని సిటి కాలేజీలో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. అయితే మంగళవారంలో పు రూ.2లక్షల48వేల ఫీజు చెల్లించాలని, లేదంటే మరోవిద్యార్థికి సీటు కేటాయిస్తామని కాలేజీ యాజమాన్యంచెప్పింది. దీంతో విద్యార్థి ఆర్థికసాయం చేయాలని సోమవారం రాత్రిపట్టణంలో సీవీఆర్ బంగ్లా ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, డీసీసీ మాజీఅధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డిని విద్యార్థి శ్రీనివాస్ తన తల్లితో కలిసి విన్నవించాడు. స్పందించిన వారు కొంత నగదును అందజేశారు. తమ నాయకులు భాగస్వాములు అవుతూ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇతర నాయకులు నగదు అందజేశారు. మొత్తం రూ. లక్షా73వేల నగదును విద్యార్థికి అందజేశారు.

పార్కులో పనులు పూర్తి చేయాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 13 : పార్కులో మిగిలి పోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని బీసీ కాలనీలో కొత్తగా నిర్మించిన మున్సిపల్ పార్కును ఆమె సందర్శించారు. త్వరలో మంత్రులచే పార్కు ప్రారంభోత్సవం ఉంటుందని, మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా బస్టాండ్ ఎదురుగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో దుకాణ సముదాయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సలీం, కౌన్సిలర్ అమీరుద్దీన్, నాయకులు సుభాష్, వెంకుగౌడ్ మున్సిపల్ కమిషనర్ సునీతకు తదితరులు పాల్గొన్నారు.

తాగిన మైకంలో కన్నబిడ్డను చంపబోయిన తల్లి

జడ్చర్ల, ఆగస్టు 13 : తాగిన మైకంలో కన్నబిడ్డను గొంతునులిమి చంపబోగా గమనించి సమీపంలో ఉన్న యువకుడు రక్షించాడు. చంటిబిడ్డతోపాటు తల్లి పిల్లల ప్రాణాలు కాపాడిన ఘటన పాలమూరు జిల్లాలో మంగళవారం చోటు చేసుకున్నది. జడ్చర్ల మండలం చిన్నఆదిరాల గ్రామానికి చెందిన పార్వతి, యాదయ్య భార్యాభర్తలు. వీరికి ఇద్దరు అనిత (3), నెలరోజుల చిన్నారి ఉన్నారు. దంపతులు కలిసి సోమవారం జడ్చర్లకు వచ్చి ఓ కల్లుదుకాణంలో ఫుల్ గా కల్లు తాగారు. ఆమెకంలో యాదయ్య, భార్య, ఇద్దరు పిల్లలను వదిలి వెళ్లిపోయాడు. దాంతో పార్వతి తన ఇద్దరు కూతుళ్లను తీసుకొని మున్సిపాలిటీలోని పాతబస్టాండ్ సమీపంలోని రైల్వే ట్రాక్ పైకి వెళ్లింది. పెద్ద అమ్మాయి అనితకు బిస్కెట్ ఇచ్చి తన చేతిలోని చంటిబిడ్డ గొంతునులిమి చంపబోయింది. ఆ పక్కనే ఉన్న జడ్చర్లకు చెందిన ముబీన్ గమనించిన తల్లి చేతిలో ఉన్న చిన్నారిని తీసుకొని రక్షించాడు. అయితే చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో 108 కు ఫోన్‌చేసి తల్లీపిల్లలను జడ్చర్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ వారికి చికిత్స అందించి ఇద్దరి ప్రాణాలను కాపాడారు. ఈ విషయమై దవాఖాన వైద్యులను వివరణ కోరగా కల్లు తాగిన మైకంలో పిల్లలను చంపి.. తాను కూడా రైలు కిందపడి చనిపోయే ప్రయత్నం చేసినట్లు తమతో చెప్పినట్లు అక్కడి డాక్టర్లు తెలిపారు.

బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఏసీబీ అధికారులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 : కోయిలకొండ బీసీ హాస్టల్‌లో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, శానిటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మంగళవారం నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలంలో బీసీ హాస్టల్‌లో అధికారుల బృందం దాడులు నిర్వహించారు. మహబూబ్‌నగర్ రేంజ్ ఉమ్మడి జిల్లాల ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో అందుబాటులో లేని వార్డెన్ రాధాకృష్ణ విషయం తెలుసుకొని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్న వార్డెన్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తనిఖీల్లో నిర్ధారణ అయ్యినట్లు, తనిఖీల రిపోర్టును ఉన్నతాధికారులకు అందజేస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 : మాదక ద్రవ్యాలు వాడకంతో జీవితాలు నాశనం అవుతాయని అదనపు ఎస్పీ రాములు అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ మండలంలోని జేపీఎన్సీఈ కళాశాలలో చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాలు తీసుకోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్, ఆంటీ నార్కోటిక్ బ్యూరో హైదరాబాద్ సీఐ రామునాయక్, జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన సీతాఫలాలకు అంతర్జాతీయ గుర్తింపు

రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్న ప్రొఫెసర్లు

నవాబ్‌పేట, ఆగస్టు 13 : పాలమూరు జిల్లాలో పండే సీతాఫలాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ కళాశాల యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సైదయ్య తెలిపారు. మండలంలోని కొల్లూరు రైతు వేదికలో సీతాఫలాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కొల్లూరు, అమ్మాపూర్, జంగమయ్యపల్లి, నవాబ్‌పేట, పోమాల్ గ్రామాల్లోని దళిత రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ షహనాజ్, డాక్టర్ పూర్ణిమ, బేబీరాణి, వినోద్ రావు, నరేందర్‌రెడ్డి, గజానంద్, రాములు, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వంటావార్పు

జడ్చర్ల, ఆగస్టు 13 : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం తొమ్మిదో రోజుకు చేరింది. మంగళవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు వంటావార్పు నిర్వహించారు. వీరికి సామాజిక వేత్త అనిల్‌కుమార్ సంఘీభావం ప్రకటించారు. మధ్యాహ్నం కమిషనర్ రాజయ్య కార్మికులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, మహేశ్, కేశవులు, నర్సింహ, అలివేల, అంజమ్మ, యాదయ్య, చంద్రమౌళి, శంకర్, శివకుమార్, రాజు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట వంటావార్పు చేస్తున్న కార్మికులు

టీచర్‌గా మారిన కలెక్టర్

- విద్యార్థినులతో కలిసి భోజనం.. కలివిడిగా మాటామంతి
- ఏటీసీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి
- కలెక్టర్ విజయేందిరబోయి

కేజీబీవీ విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 13: మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి కాసేపు టీచర్‌గా మారి పాఠాలు బోధించారు. గంటకుపైగా 8వ తరగతి విద్యార్థినులతో కలివిడిగా ఉంటూ పాఠ్యాంశాలపై అవగాహన కల్పించడంతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలను సులువుగా ఎలా అర్థం చేసుకోవాలనే అంశాలను విడమర్చి చెప్పారు. మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని కోడూరు సమీపంలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ 8వ తరగతి విద్యార్థినులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. మిషన్ భగీరథ మంచినీరు అందుబాటులో లేకపోవడంతో తాగునీటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలుపడంతో కోడూరు తండా నుంచి కేజీబీవీ వరకు పైప్‌లైన్ వేసి మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పుల్లారెడ్డికి కలెక్టర్ సూచించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాలలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)ల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. బాలురు, బాలికల ఐటీఐ కళాశాలల్లో అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలు, నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతి, నిధుల కేటాయింపు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సేకరించారు. ఐటీఐల ఆధునీకరణతో నిరుద్యోగ యువతకు అంతర్రాష్ట్ర స్థాయిలో అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రాజెక్టు అందుబాటులోకి రానుందని తెలిపారు. కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్రాగస్టు ఘనంగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్, ఆగస్టు 13 : పండ్రాగస్టు వేడుకలను పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంను ఎస్పీ జానకితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్ రైస్‌ను నిర్ణీత గడువులో డెలివరీ చేయాలి

మిల్లర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 13 : నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ రైస్‌ను నిర్ణీత గడువులోగా డెలివరీ చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ మిల్లర్లకు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రైస్‌మిల్లర్లు, పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తాసీల్దార్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మిల్లుపట్టిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి నిర్ణీత సమయంలో చేరవేయడంలో అలసత్వం వహించరాదన్నారు. 2021-22, 2022-23 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సెప్టెంబర్ మొదటి వారంలోగా సీఎంఆర్ అందించేలా మిల్లర్లు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీలు